ఖాలీ adj. خالي *Khālī*. Empty, vacant, unoccupied. ఉత్తదిగావుండే, వూరకవుండే.

కాలేజు n. s. A "College." పాఠశాల.

కాళె n. s. Mouldering. Mildew. పయిరు మొదలయినవాటికిపట్టేకాటుక. ఆపయిరుకుకాళెపట్టినది the grain is mildewed.

కాలేయము n. s. The liver, or jecur?

ఖాల్సా n. s. خالصہ *Khālsa*. A commonwealth. The government of the Sikhs was formerly divided among a number of petty independant chieftains under the Khalsa or commonwealth fixed by Guru Govind.

ఖావందు n. s. خاوند *Khāvand*. Lord, master. ఎజమానుడు.

కావా n. s. کاوا *Cāvā*. The manege, lunging. గుడిత్రిప్పుల.

కావాబల్ల n. s. *Cāvā*. A sort of planks, (mentioned in the Tariff.) ఒకతరహాపలకలు.

గావాయి n. s. *Cāvāi*. A ship's topmast. వాడకానస్తంభము.

కావేశి, or కావేషి n. s. Spite, malice, ill will. ద్వేషము, కార్పణ్యము.

కావొను A vulgarism for కావచ్చును "*It may be perhaps.*"

ఖాజీదార్, or ఖాజీదారివాడు n. s. قازدار *Kāzdār*. A groom, or horsekeeper. గుర్రపువాడు.

ఖాసా adj. خاصہ *Khāsa*. Own, personal. స్వంత. ఖాసాగా personally, he himself. ఖాసాను

వారి coming in person: (the phrase used for the circuits made by any ruler: as a commanding officer, a collector, or a judge.

ఖాసా n. s. خاصه *Khasa.* A slave or hereditary bondsman; such as are found among native gentlemen in the north, but they are never sold.

ఖాసు for ఖాసా adj. خاص *Khas.* Own, private, personal. స్వంత.

గాసు n. s. A sheave of a pulley. కప్పిచక్రము.

కాహిలా n. s. کاهیلا See కాయిలా.

కి Ki, కీ Kī, ఖి Khi, ఖీ Khī,

గి Gi, గీ Gī, ఘి Ghi, ఘీ Ghī.

కించాటు for కించ n. s. Sorrow. వ్యాకులము. మహాకించాటుగావున్నది I am very sorry for it.

కించాయిలు n. s. The English word 'Consignment.' అప్పగింత.

కిచాట for కీచట n. s. Quarrel, dispute. వాగ్వాదము.

కిచిడీ n. s. کھچڑی *Khichri:* (vulg. kitchery) The dish called పులగము or boiled rice mixed with split pulse.

కిటికి, or ఖిడికి n. s. کھڑکی *Khirki.* A window: a little door: a ship's gangway. గవాక్షి, దిడ్డివాకిలి.

కిట్టికోల n. s. (Tamil கிட்டிக்கோல்) Thumb-screws. వేళ్లకుకిందమీదపెట్టిపొత్తేచిటికోలలు.

గిడ్డంగి n. s. *Giddingi.* A *godown:* (from the Malay *gandong*) an outhouse, office, store-room, or prison. కొట్టు, గది.

కితాసారగుడ్డ n. s Canvas. కిత్తాను.

కితాని for కిత్తాను n. s. کتان *Kitān.* Canvas. కితానారగుడ్డ.

కితాబు n. s. کتاب *Kitāb.* A book. But more commonly a corruption of خطاب ఖితాబు *khitāb,* any honorary title.

కినారా n. s. کنارہ *Kinara.* Edge, border, bank. కట్ట, తీరము.

గిన్నెకాసు n. s. *Ginneh-cāsu.* (Tamil, கிண்ணிக்காசு) "Cup-coin." A gold coin formerly in use worth (Rs. 17-8-0) five pagodas. See వర్తమానతరంగిణి newspaper of 4th January 1849 in a list of coins.

కిఫాయతు n. s. کفایت *Kifayat.* Benefit, advantage, profits. లాభము, ఆదాయము.

కిమ్మత్తు n. s. قیمت *Kīmat.* Price. ధర, వెల.

కిమ్మత్తురవానా n. s. قیمت روانه A pass certifying the value of the goods. ఆయాసరుకులవెలనుగురించినరహదారి.

గిరదా adj. گرده *Girda.* A round or circle. గుండ్రని.

గిరదాయించుట v. a. To surround, to gird in. చుట్టుకొనుట.

గిరవు, or గిరువు n. s. گرو *Girō.* Pawn, pledge, security. కుదవ, తాకట్టు.

గిరాకి n. s. گران *Girān.* Dear in price. ఖరం, అధికవెల.

ఖిరానా for కిరానా n. s. کرانا *Kirāna.* Grocery. చిల్లరసామాను, పుప్పుమిరపకాయచింతపండుమొదలయినమసాలాలు.

కిరాయ, or కిరాయి کرایه *Kirāya.* Rent, hire, fare. బాడుగ, కూలి, సత్తము.

గిరువు, గిరౌ, or గిరో n. s. گرو *Girō.* Mortgage, pawning. కుదువ, తాకట్టు.

గిర్దావరి n. s. گردواری *Girdawari.* A circular (order) ఒట్టుహుకుము,

ఖిర్దు n. s. خرد *Khird.* Cultivation. కృషి, వ్యవసాయము. ఖిర్దు ఆబాదుచేసుకొని having cultivated fully.

గిలాబ n. s. کلابه *Gilāba.* Plastering, applying, laying on: *paying* after caulking. గచ్చుపూయడము, వాడపలకలసందుకులప్పుమువేసినదానిమీదకీలుమొదలయినవాటినిచరమడము.

గిలాబతి See కలాబత్తు.

గిలాబతుంగ? "Gelleba tunga." Rox. 1. 199. Cyperus tenuiflorus.

గిలాబు See గిలాబ.

గిలాసు, or గ్లాసు n. s. A wine "glass." గాజుగిన్నె.

కిలింట, or కిలేంటు n. s. A port clearance bill, taken to prove that a ship has paid all port dues. వాడతర్లిపోవడమునకైయిచ్చేశలవుచీటి.

గిల్ల, or గిల్లామాటలు n. s. Slander, scandal, tale-bearing. చాడి, అంగుడుదుడిపిమాటలు.

గిల్లటల adv. (a bad phrase not to be used) Early, betimes. పెందలకడ. ప్రొద్దుగిల్లటలతింటాము we shall dine betimes.

కిసము n. s. قسم *Kism.* Kind, sort. విధము, తరహా.

కిస్తి n. s. قسط *Kist.* An instalment towards payment. వాయిదా.

కిస్తిబంది n. s. قسطبندي *Kist bandi.* Settlement of payment by instalments. వాయిదాలయేర్పాటు. See జమాబంది. కిస్తిబందిప్రకారముగా in instalments.

కిస్తు n. s. See కిస్తి.

కిస్మిసు n. s. كشمش *Kishmish.* A raisin. ద్రాక్షపండు.

కిస్మిసుపండుగ n. s. "Christmas:" which natives imagine to be connected with the preceding word! కిరస్తుపండుగ.

కింకాబు, or కీన్కాబు n. s. كم خواب *Kam khwab.* 'Kincob,' cloth of gold: brocade, silk worked with gold or silver flowers. బుట్టాలువేసినపట్టు.

కీలి n. s. *Kīlī.* A key. తాళంచెవి.

కీలిపట్ట n. s. *Kīlī pitta*: a fish: a species of perch. ఒకచేప. Russell No. 126, 195.

కీవాడ n. s. "A tract of land in which garden produce is generally cultivated, and which was formerly a part of the village." ఊరిచుట్టూవుండేపాటిపొలము. D.

కీసా n. s. كيسه *Kīsā.* A pocket in a jacket. చొక్కాలోనిసంచి, జేబు.

కు కూ ఖు ఖూ గు గూ ఘు ఘూ

కుంచ, or కుంచీ n. s. *Kuncha.* A sort of cap, with a flap behind. విడ్డలకువేసేభైరవాసము.

కుంజరి for కుంజడా n. s. *Kunjari.* A huckster, a fruiterer. చిల్లర అంగడివాడు, పసారీదుకాణపువాడు, పండ్లమ్మేవాడు.

గుంజాటన, or గుంఝాటన n. s. Grief, regret. వ్యసనము.

గుంజాయిషి n. s. گنجايش *Gunjāish.* Capacity: profit: the usual meaning is, defect, incompleteness, imperfection. లోపము. ఆలెక్కలో గుంజాయిషీయేమిన్నిలేదు there is no defect in this account.

గుంటమాన్యము n. s. A petty manyam. (Viz.) ఒకచిన్నమాన్యము.

గుండీ n. s. گنڈی *Gundi.* A button: a kind of flower. బొత్తాను, పొకపుష్పమున్ను.

గుండుసాల n. s. The circle around Madras: the jurisdiction of Madras, under the Supreme Court's authority.

కుంద్రాయిపొట్టు n. s. *Kundrai pottu.* Small dried fish. మత్స్యవిశేషము.

కుంద, or కుందా n. s. كندا *Kunda.* The butt of a gun. తుపాకిఅడుగు.

కుంఫిణి, or కుంభిణి n. s. 'A company' of sepoys: or the East India Company. సిపాయీలదళము, ఇండ్యదేశమునుయిప్పుడుయేలేసభవారు.

గుంబద్ n. s. گنبد *Gumbaz.* A dome. గుమ్మటము. కలశము.

కుంబీ n. s. Bleaching (cloth) చలవచేయడము.

కుచ్చి, or కొచ్చి n. s. Cochin, a town in Malabar. ఒకపట్టణము. కొచ్చికుక్క a spaniel. కుచ్చిగుర్రము a horse brought from *Kutch.*

గుజరాతి adj. Appertaining to Guzerat, made at "Guzerat." గుజరాతివాడు an inhabitant of Guzerat.

గుజరాని n. s. گذران *Guzran.* Life, employment, livelihood, daily bread, subsistence. వృత్తి, జీవనము.

గుజరాయించుట v. a. گذراننا *Guzaranna.* To present, offer. ఇచ్చుట.

గుజరి, గుజిరి or గుజిలి n. s. A market place, thieving bazar (a Madras word.) గుజిరివేళ shopping time: about sunset.

గుజస్తా adj. گذشته *Guzashta.* Passed, elapsed, సాలుగుజస్తా last year.

గుజారతు n. s. (Error for *Guzārish.*) Possession, holding (in charge;) వశము. Intervention. అతనిగుజారతిని by, or through him as an agent. హజాంగుజారతినిపంపించినరూపాయీలు the rupees sent by the barber.

గుజారి n. s. An opulent man. ధనవంతుడు D.

గుజురాను n. s. گذران *Guzran.* Passing, livelihood. జరగడము, జీవనము. అక్కడగుజురానుచేయచాలరు they cannot prosper well there: they do not get on well.

గుజ్జేరికుక్క for గుర్జీకుక్క n. s. A shock spaniel. కుచ్చికుక్క.

గుడిగీ n. s. گرگی *Gurgī.* Trowsers, pantaloons. (more particularly breeches.) మోకాలిదాకా వుండేచల్లడము.

గుడిగుడి, or గుడుగుడు n. s. A small hookah. చిన్నవుక్కా.

గుడిదీ n. s. A peg; a small bit of wood?

కుడివారము n. s. (Tamil குடிவாரம்) The ryot's share of the crop. See మేలువారము.

గుడ్డె n. s. (Odhra language?) A rising spot of ground.

కుతిగూర్చుట v. a. Error for కృతిగూర్చుట, అనగాపొసగించుట.

ఖుతినీ n. s. ختنی *Khtni.* Satin; so called as being brought from Khoten. It is made of silk and cotton. కుత్తనీపట్టు.

ఖుద్, or ఖుద్దున adv. خود *Khud.* Self, personally, without intervention. ఖుద్రాజీ of his own accord, voluntarily. ఆయన ఖుద్దున వెళ్లినాడు he himself went.

గుదస్తు See గుజస్తా.

కుదిర్తి for కుద్దురత్ n. s. Power, ability, authority. అధికారము.

కుదీలు n. s. A cant word used at cards. ప్రతిజ్ఞ, అనగా కాకితముల ఆటలో అయిదుపట్లుపట్టుతాననిచేసేప్రతిజ్ఞ.

గునహ n. s. گناه *Gunah.* A sin, crime, fault. పాపము, నేరము.

గునాగారి, or గుణేగారి n. s. گناهکاری *Gunahgari.* A fine, mulct. అపరాధము.

గున్నాపట్ట n. s. Gold paper or silver paper. వెండిబంగారువలె మెరిసేకాకితము.

కున్నారము n. s. Glassware? A. DK. పింగాణులు.

గుప్తి, గుంమితి n. s. A dagger.

గుబారు n. s. Rumour. పుకారా, అవాదా. వాండ్లు అక్కడికివచ్చి చేరినారు అనేదిగాయిక్కడగుబారుగావున్నది it is reported here that they have gone there.

కుమందాన్ n. s. (A French word,) "Le Commandant." మొనగాడు.

గుమస్తా n. s. گماشته *Gumāshta.* (vulg. Gomasta) An assistant, a clerk, factor, or agent. బదులుమనిషి.

గుమాని adj. گمانی *Gumānī.* Suspicious, suspected. సందేహించబడ్డ.

గుమాను n. s. گمان *Gumān.* Suspicion, doubt, uncertainty. సందేహము.

గుమాయించుట, or ఘుమాయించుట v. n. To spread as scent. వ్యాపించుట. ఆఅత్తరుయిల్లంతాఘుమాయిస్తున్నది the scent of the attar is spread throughout the room.

గుమారు n. s. *Gumār.* A ship's gang-way?

గుమాష్ట n. s. See గుమస్తా.

గుమిచి n. s. A sentry box. పారావాడు నిలిచేగూడు.

కుముందాన్ n. s. (French word) "Le Commandant." A leader or captain. మొనగాడు.

కుమ్మకు n. s. کمک *Kummak.* Aid, help, reinforcement, assistance. సహాయము.

గుమ్మటము n. s. گنبذ (*Gunbaz.*) A dome; a balloon: a fire-balloon.

గురకాయించుట, or గురుకాయించుట v. a. To turn upon one as a hog does when struck. గ్రుబుర్రుమనుట, గుర్రుమనుట.

ఖురడా for ఖురదా n. s. خورده *Khurda.* Batta, subsistence: copper coin. బత్తెము, దుడ్లు, పైసాలు.

ఖురాకు n. s. خوراک *Khurāk.* Food, batta, subsistence, money. కూడు, బత్తెము, బత్తెపుకానులు.

కురాళము, or ఖురాళము n. s. An awning. మేలుకట్టు.

కురాసానివామము n. s. خراسانی جوان *Khurasāni ajwāyan.* Black henbane. దీప్యము, ఓమము.

కురింజి, or కురువిందము n. s. Corundum-stone. కురువిందపురాయట.

కురిచి n. s. قرص *Kurs.* A chair: a wooden seat.

కురుజీ for కురుసీ n. s. A seat. Or, for خوگیر *Khōgir,* a pack saddle. ఆసనము, గంత.

కురుత n. s. *Kurata.* A sort of fish? Russell, plate 101. "Cooroota" calls it Sparus Spinifer. మత్స్యవిశేషము.

గురుదా n. s. A kind of sword. ఖడ్గవిశేషము. T. 1. 9.

కుర్తా for కుర్తా n. s. كرتا *Kurta.* A coat; a jacket. చొక్కాయి.

ఖుర్దా n. s. خورده *Khurda.* Half pence, copper, small change. దుడ్డు. పైసాలు.

ఖుర్దుబుర్దు n. s. (خورده وبرده *Khurda wa burda.* Eaten and stolen.) Embezzlement. అపహరించడము.

గుర్ర n. s. غره *Ghurra.* The first day of a month. ఒకటోతారీఖు. బగుర్రయిసెప్టంబరు on the first of September.

గుర్రపుచబ్బుకు (for గుర్రపుచబుకు properly చాబుకు) n. s. A horsewhip. కొరడా. A long slender fish. Russell, No. 30. Syngnathus Typhlus *Linn.*

కుల్‌వార్ n. s. كلوار *Kulwār.* A settlement made with the Ryots individually. రయ్యతువారి, ఆసామివారి. కుల్‌వారిపట్టా individual settlement.

గులాము, or గులాబు for గులాం n. s. غلام *Ghulām* A slave, "your humble servant." దాసుడు.

గులాబు, or గులాబిపువ్వు n. s. گلاب *Gulāb.* A rose. గులాబిరంగు pink, rose-colour.

కుళాయి, or కుల్లాయి for కులా n. s. كلاه *Kulāh.* A little cap. టోపి.

ఖులాయించుట v. n. To look handsome. అందముగా అగుపడుట. ఆరంగుఖులాయిస్తున్నది the colour looks handsome.

గులాలుపొడి n. s. گلال *Gulāl.* The red powder flung about in the *Hoeli or* festival to Cupid. ఎర్రపొడి.

ఖులాసా n. s. خلاصه *Khulasah.* Abstract, abridgement: essence, intrinsic subject. సంగ్రహము, నిర్గు, సారాంశము. ఖులాసాగాఉండే free, open, disengaged, at ease. విడిగాఉండే.

గులిమెంది n. s. گل مهندي *Guli mehndī.* The balsam-flower. (Impatiens balsamina. Rox. 1. 651.) A sort of fish, a species of *Sparus*: or mullet. Russell (Nos. 107. 157. 158.) mentions the లామగులిమింద, రాతిగులిమింద red mullet, and బండిగులిమింద the surmullet.

కుల్కర్ని n. s. *Kul-carni.* The village clerk: the register of a village. కర్ణము. దేశకులకర్ని accountant of a district, the hereditary village accountant.

గుల్లదము n. s. *Gulladām.* Pink colour. వర్ణవిశేషము. తెల్లగుల్లదము carnation, flesh-colour.

ఖుల్లసు n. s. خلاص *Khulas.* Particulars, substance or essence. వివరము, నిర్గు, సారాంశము. ఖుల్లసుగా thoroughly, essentially.

కుల్లు for కుల్ adj. كل *Kul.* All, whole. యావత్తు.

ఖుశామది, or ఖుషామత్తు n. s. خوشامدي *Khushāmadi.* "You are welcome." i. e. Flattery, a flatterer. స్తోత్రము, పొగడేవాడున్ను.

కుశిని n. s. (The french word cuisine.) A kitchen. వంటయిల్లు. కుశినివాడు a cook. వంటవాడు.

ఖుషాలు n. s. Gladness, joy. సంతోషము.

ఖుషికి, or ఖుషిగి n. s. خشكي *Khushki.* Untilled land. దున్నని నేల, బీడు. ఖుషిగిజిరాయితి cultivating untilled land. ఖుషికిబాగాయతి dry land cultivated as garden land. తోటలువేయబడ్డ మెట్టపొలము.

ఖుషి n. s. خوشي *Khūshī.* Pleasure, delight, mirth, joy. సంతోషము.

ఖుష్కిపైకితరి n. s. (تري) *Khushki-paikī-tarī.* Wet cultivation, carried on in lands which were hitherto classed as "dry." (Bellary.) తుంజెతరంనంజె, మెట్టలోచేయబడ్డవాగాని.

ఖుష్ఖరీదు n. s. خوشخريد *Khush kharīd* (Price, value. Reeve.) Paying in ready money (Richn. 638.) Private sale; not auction. చెయివెలకు అమ్మడము.

ఖుష్బాషు n. s. خوشباش *Khushbhash.* He who is free. ఖులాసాగాఉండేవాడు.

ఖుసూరి n. s. قصوري *Kusūrī.* Fault, defect. లోటు.

కూంఱాయిపొట్టు n. s. Powdered salt-fish used as a condiment. మసాలాగాచేసేపుప్పుచేపపొడి.

ఖూంవారి for కౌంవారి n. s. قوم واري *Kaum vāri.* The tax levied upon different castes. ఆ

యాకులాలవారిమీదతీసేపన్ను. వలకట్లఖాంవారి the fees paid for the right of fishing.

కూచిమతము n. s. Name of a sect among the Satanies. సాతానులలో వొకమతము.

కూచీచేసుట v. n. کوچ *Kūch.* To march. దండు మొదలయినవిప్రయాణమవుట.

కూజా, or ఖూజా n. s. کوزه *Kūzā.* A goglet or gugglet: a carboy.

కూడాలు n. s. (See గోడాలు and మసానీలు) The rattlins of a ship's masts.

కూడికెవాండ్లు n. s. Partners in merchandize or trade. (Vizag.) పాలికాపులు.

కూనలమ్మచీర n. s. A kind of petticoat named after a certain village rural goddess.

ఖూని n. s. خونی *Khūnī.* Manslaughter, murder. హత్య. ఖూనీఖోరు a murderer. ఖూనిరయ్యతు any delinquent.

ఖూబి خوبی *Khūbī.* Good: benefit: the real fact. ఫలము

ఖూబు interj. خوب *Khūb.* Well done! hurrah! శహబాస్.

ఖూబు adj. Good, excellent. క్షేమమైన, బాగైన.

కూమవారి n. s. قوم *Kaum.* A tax levied as mohturfa, on a caste. ఆ యాకులస్థులమీదతీసేపన్ను.

ఖూము n. s. قوم *Quam.* Tribe, sect, caste. కులము.

కూర్ణిశాత్ n. s. کورنشات *Kūrnishāt,* Prostrations; homage. దండము, వందనము. This phrase is used at the beginning of letters.

కూర్మయివాండ్లు n. s. A kind of mendicants. ఒకతరహాబిచ్చగాండ్లు.

కూర్వ n. s. The ribs of a ship, or the bends. Also in carpentry, a bent piece of wood. వాడకూర్పుకువేసేవంకరకొయ్య.

కూళము n. s. (Tamil கூளம்) Chaff of straw, hem. &c కొంటు.

కె కే ఖె ఖే
గె గే ఘె ఘే

ఘెండా for గైండా n. s. A rhinoceros. ఖడ్గమృగము, దీనిముక్కుమీద వొకకొమ్ముంటున్నది.

కెచ్చెళితనము n. s. "Rioting" (Pt in Rom. xiii. 13.) అల్లరి, దొమ్మి.

కెదువు n. s. (A vulgar spelling for కడువ) A term, a fixed time for payment, an instalment. వాయిదా.

కెలీపు for కెలాఫ్ n. s. A cover. ఒర. కెలీపుకత్తులు swords with covers. కెలీపుతుపాకులు muskets with covers.

ఖేటా adj. Separate. వేరే.

ఖేటాగా adv. Separately, apart. వేరేగా.

ఖేటాయించుట v. n. To separate, share out, divide. వేరుబడుట.

కేటికప్పి n. s. A block: (a kind of pully.) ఒకవిధమైనకప్పి.

ఖేడిగావుండే adj. Adulterated, not pure, debased. మిశ్రితముగావుండే, వడ్లుమొదలయినవాటిని గురించినమగాటిమాట.

ఖేతు for ఖేత్ n. s کھیت *Kheth.* A cornfield. వరిపొలము.

కేదారసింగి The D gives this as the meaning of బోదారసింగి.

కేపుమారి n. s. (Tamil) A rogue, swindler. కతెరదొంగ.

కేఫీవాడు n. s. A chandler, a messenger. వార్తావహుడు

ఖేరీజు for ఖారీజు adj. خارج *Kharij.* Extra, additional, distinct. పై. జాస్తి, వేరే.

కేపు n. s. کھیپ *Khep.* Freight. వాడకూలి, వాడమీదయెక్కించేసరుకుకుకూలి.

కై ఖై గై ఘై

కైతలు n. s. A class of mountaineers in the Rajamahendry District.

కైది, or ఖైది n. s. قیدی *Quidi.* A prisoner. నేరస్థుడు.

కైదు n. s. قید *Quied.* Prison, imprisonment. కావలి. కైదుచేయుట to imprison: to close an account.

కైఫు n. s. کیف *Kief.* Intoxication. మైకము.

కైఫియ్యతు n. s. کیفیت *Kīfiyat.* Circumstances, particulars. గుంగతి.

గైబత్తు n. s. غيبت *Ghibat.* An out-station. హజూరులో కాకబయిట.

గైబు adj. for غايب *Ghaib.* Missing, mislaid, lost. కానకపోయిన.

ఖైరాతి adj. خيراتى *Khīrati.* Charitable, given as alms. తిరిపెముగాయిచ్చిన.

గైరాదా adj. غيرادا *Gairada.* Unoccupied, waste: due, owed. ఖాలిగావుండే. బాకిగావుండే.

కైరి for ఖైరా n. s. كهيرا *Khiera.* A grey-eyed horse: a wall-eyed horse. పిల్లికండ్లగుర్రము.

ఖైరీజులు. See ఖేరీజు.

గైరు adj. غير *Ghier.* Other, besides, excepting. ఇతరమైన. గైరువిలియాకుడ్డ mislaid, missing: what *is not* found గైరు ఆదా extra collections. గైరువాజిబి unreasonable, false. గైరుమహనూలుచెట్లు trees not liable to tax. గైరు హాజరు missing, absent, not present. గైరుజవాబుజాబులు letters that require "no answer."

కైలి n. s. Of capacity: prefixed to words expressing measure.

కైలు n. s. كيل *Kiel.* Measurement of grain after thrashing and before sharing it. కైలుకాలము harvest time. కైలుదారుడు a superintendent of measurement.

కైళ్లు, or కైలు n. s. Frames like the letter A used in a pent roof. పెంకుటింటికివేసేటివి.

కొ కో ఖొ ఖో గొ గో ఘొ ఘో

కొ||, or కో|| A contraction for ఖోర్జ n. s. A pack of twenty pieces of cloth.

గొంచి n. s (K.) A field. పొలము. గొంచిగాడు the proprietor or renter of a field.

కొండపో for కొంచపో Take away.

కొండి n. s. A staple, or strong hook. కొక్కి.

కొచ్చె adj. (Tamil கொச்சை) Wry, wrong: mispronounced. యాసి.

కొట్టము n. s. A cow-house. పశువులదొడ్డి.

కొట్టాయి n. s. A large shed or pent roof. కొట్టాయిపుత్సవము the feast of tabernacles celebrated in Vishnu temples.

కొఠా n. s. A bale or parcel of cowries (usually 12,000) brought from the Maldives.

కొఠారు n. s. A magazine or store. ఉప్పుకొఠారు a salt depot.

కొఠి n. s. كوٹهي *Kothi.* A storehouse: a bank: A mercantile firm. కొఠివేయుట to set up or open a bank.

కొఠిడి n. s. كوٹهري *Kōthri.* A closet, a strong room. గృది.

కొత్తవాలు, or కొత్వాలు n. s. كوتوال *Kōtwāl.* The chief officer of the police (of a city or town.) కొత్తవాలుచావడి the kotwal's hall or court.

ఖొదావందు n. s. خداوند *Khudawand.* Lord, master. స్వామి ఖొదావందుగరీబుపర్వరసలామత్ خداوندغريب پرورسلامت

గొయ్యాపండు n. s. The guava fruit. This is a Spanish word (guyaba) of Mexican origin. See Lockharts Bernard Diaz. Chap. 162. జాంపండు.

గొరక and మాతగొరక n. s. A certain fish: a species of perch. Russell, plate 132. మత్స్యవిశేషము.

కొరడా n. s. for كوڑا *Kōrā.* A whip or knot. కంచి, జాటి.

గొరసి n. s. A shoal of fish. మత్స్యవిశేషము.

ఖొరాకి n. s. خوراكى *Khoraki.* Batta, subsistence. బత్తెము. See ఖురాకు.

కొరిచెవాడు, or కొరిశెవాడు n. s. A savage, a mountaineer.

కొర్న n. s. The hyæna, a creature that eats horses and asses. తరక్షువు, గొరబోతు, గుర్రాలనుగాడిదెలనుతినేటిది.

కొలారుబండ్లు n. s. plu. A sort of cart. ఒకతరహాబండి. S. 1. 215.

గొల్ల n. s. A gôla peon; who guards or convoys money. రూకలకొట్టులోవుండే కొలువుడుగాడు.

గొల్లాగారము n. s. Tax taken from the shepherds. గొల్లవాండ్లవద్దతీసేపన్ను.

కొల్లాయి, or కొల్లాయిపంచ n. s. A kind of cloth. మడికట్టుకొనేతుండుగుడ్డ.

కొల్లెత్తువాడు n. s. A mason or bricklayer. (Madras) బేల్దారివాడు, తాపికాడు.

కొవ్వాళ్లు n. s. A sort of fish. Russell, No. 186.

ఖోగిరి, or ఖోగీరు n. s. خوگیر *Khogir.* A cushion or pad used as a saddle. జీని.

కోజు, ఖోజు or ఖోదు n. s. Trace; secret; inmost meaning. మర్మము, గుట్టు, జాడ.

గోజుబాను n. s. Ox-tongue, a certain drug, being a leaf. దర్పకము, యెద్దునాలికె.

కోజన్, or ఖోజాన్ n. s. A corge or 20 pieces of cloth. This word is used among merchants. ఇరువైవస్త్రములు.

ఖోటా, or ఖోట adj. کھوٹا *Khota.* False, not true, not real. కల్లైన, అబద్ధమైన.

కోటు n. s. A love game at cards: also "Court" a half jacket వస్త్రవిశేషము, అరచొక్కాయి, న్యాయసభయున్ను.

గోడాలు n. s. The rattlins of a ship's shrouds. నూలునిచ్చెనమెట్టు.

కోడిపుంజి n. s. A fish called gasterosteus Pterois volitans. Cuvier. Russell on Fishes No. 133.

కోతకటాయి n. s. Fees formerly paid for leave to reap a crop. కోతశలవుకైయిచ్చేరూకలు.

కోతల్ n. s. کوتل *Kotal.* A led horse: something which is more than absolutely necessary. మిగతగావుండేటిది.

గోదు, or గోందు n. s. گوند *Gōnd.* Gum, with which letters are secured instead of wafers. జాబులకు అంటించేబంక. గోదుచేయుట thus to close a letter. బేగోదుగావుండే unsealed, open.

ఖోదు n. s. See కోజు.

కోనముచేపు n. s. The mango fish or Tupsee Muchchhee. Russell No. 185. మత్స్యవిశేషము.

కోపా n. s. A "cup" denoting a certain measure; a *cup-ful.* గిన్నె.

కోపు n. s. A firm or mercantile house. కోపుదారుడు a sorter of cloths, a ware-house man.

కోము n. s. for قوم *Qaum.* Caste, tribe. కులము.

గోరి n. s. for گور *Gōr.* A tomb; a grave. పీనుగనుపాతిపుయినకట్టినది.

కోర్వపొగాకు n. s. A superior kind of tobacco. శ్రేష్ఠమైనపొగాకు.

గోలాపు, or గోలాము n. s. غلام *Gholam.* A slave. దాసుడు.

గోలి, or గోలిగుండు n. s. گولي *Gōlī.* A marble or small ball. పిల్లగాండ్లు ఆడుకొనేబచ్చెనచరిమినపుంట.

గోలిదిబ్బ n. s. A churchyard or burying ground. పాతేచోటు

కోలుకాడు n. s. (K.) The assistant of a custom house officer.

కోల్కాడు n. s. An exciseman. See కోలుకాడు.

గోవాపండు n. s. Guava fruit. గొయ్యాపండు.

కోవిల n. s. A pagoda or temple. గుడి.

కోవిలాళ్వారు n. s. The box in which the Vaishnavites keep their images. మందహాసము.

గోశబుర్ద n. s. Nautical phrase for coming to. వాడగోశబుర్ద అయ్యెను the ship came to.

గోషాగావుండేస్త్రీ, or ఘోషామనిషి n. s. A woman living in privacy, cloistered; as an inmate of a seraglio. రాణివాసముగావుండే ఆడుది.

ఘోషామనిషి n. s. from گوشه *Gōshā.* A woman living in privacy, cloistered as an inmate of a seraglio. రాణివాసముగావుండేటిది.

గోషుపేషు, గోష్పేషు n. s. گوش پیچ *Gōsh pēch.* A piece of cloth or shawl tied over the turban. పాగామీదసొగసుగాకట్టుకోబడ్డవస్త్రము. H. 4. 107.

గోష్టుగుత్త n. s. The joint renting of a village by all its ryots (Ganj.)

గోష్వార, or గోష్వార n. s. گوشواره *Gōshwāra.* An abstract; an index; a tabular statement, wherein each article in a general account is reduced to it's proper head.

కోస్తా n. s. Territory: a sea "coast." (See Madras Reg. 1. of 1817.) కోస్తావర్తకము the coasting trade.

గౌరిశాయి n. s. A certain coin. ౧౫ అపరంజీలకు మారేనాణెము.

కౌలు n. s. قول *Quoul.* A writing of assurance, agreement or engagement as granted by Government to the cultivator of the soil; safe guard or warrant to pass (as granted to an enemy.)

గ్యప్తి for గప్తి n. s. Recollection. జ్ఞాపకము.

ఖ్యాలి, ఖ్యాలు n. s. خیال *Khiyal.* Imagination; delusion: a kind of song. ఎంచడము, భ్రమ, పాట.

గ్రాది n. s. (Bengali word) A bannister, balustrade, railing or *chevaux-de-frise.* కటకటాలు.

గ్రామగ్రాసిగాఁవుండే adj. Included in a village. ఒకపురిలోచేరివుండే ఆపురములోకిగ్రామగ్రాసిగాఁవున్నపల్లె a hamlet included in the village.

క్రీస్తనుడు n. s. A "Christian." కిరస్తువాడు.

చ ఛ జ ఝ

See note on క, ఖ K Kh. The letters చ and చె generally take each other's places, as చతుర్థి, చంద్రుడు which are wrongly written చెతుర్థి, చెంద్రుడు and చాం takes the form of చేం as చాంతాడు for చేంతాడు.

జంకాయించుట v. a. To make a horse dance. గుర్రాన్ని ఆడించుట.

జంఖానా, or జంఖానా n. s. جمخانه *J-amkhānā* A carpet.

జంగార్ పచ్చ n. s. زنگار *Zangar*. The sub-acetate of lead: verditer, a greenish blue dye: semi-vitrified oxide of lead.

జంగికట్టుబడి n. s. Troops raised for war and then allowed land for subsistence.

జంజీరు n. s. زنجير *Zangīr*. A chain. గొలుసు. జంజీరుజామీను mutual or "concatenatory" security, in which each man becomes security for the rest. (Bel.)

చండివాళము n. s. (K.) What is given to ratify a bargain, earnest money, a handsell. తరుగు, సంచకరువు.

చండివాళము n. s. (Tamil சண்டிவாளம்) Loss in redeeming any article.

జండా, జెండా or జండ n. s. جهنڈا *Jhandā*. A flag staff. ధ్వజస్తంభము. ధర్మజండయెత్తివున్నాడు he has established justice on its true basis.

జంత, or జంతె n. s. A machine for weeding a field. కలుపుపోయ్యేటట్టుదున్నేసాధనము.

జంత్రి n. s. جنتری *Jantrī*. An almanac. పంచాంగము.

చందా n. s. چنده *Chandā*. A *Quota* or portion of a sum due: a subscription. చందాకాగితము subscription paper. పురిమీదచందావేసుకొనుట to raise a subscription.

జందాడు, or జముదాడు n. s. A dagger బాకు.

జంవాళము n. s. A dagger. కటారి.

చందుకా for చందూక్ n. s. صندوق *Sandokh*. A box or trunk. పెట్టె.

చందువా n. s. چندوا *Chandwa*. The cloth of a ceiling: the top of a bed, the tester tilt of a cot. T. 3. 133.

చందోలిపిట్ట n. s. A sort of lark.

జంఖానా for جمخانه *Jam khana*. n. s. A carpet. కిందవేసుకొనేటిది.

చకడాలు, or చకడాబండ్లు n. s. Common carts. సామాన్యమైనబండ్లు. Bob. 1. 153.

జకాతి, or జకాయతీ n. s. زکوٰة *Zakāt*. Custom-house duty. సుంకము. జకాయతీకుత్త a contract for custom-house duties.

చకునామ for چک نامه n. s. چکنامه *Chaknamā*. A map, or plan of lands. భూములు మొదలయినవాటికటము.

జకీరా n. s. ذخيره *Zakeerah*. A store or hoard. చేర్చిపెట్టినది.

జక్కించుట v. n. Perhaps from جهک مارنا *Jhakmarna*. To be in error or fault అపరాధియాట. నాలుగురూకలువానిముఖముమీదపారవేస్తేజక్కించినట్టుచేస్తాడు if you pay him something he will do it submissively.

చక్రములు, or చక్రరూకలు n. s. Some small gold coin.

జగాబాకు n. s. A sort of dagger. ఒకవిధమైనబాకు. H. 5. 18. కంఠునిచేతిజగాబాకనంగ.

జజాయి, or జజాలి n. s. جزايل *Jazāil*. A wall-piece fired from a swivel or long swivel-musquet. పెకవిధమైనతుపాకి.

చటాకు n. s. چهٹاک *Chhatak*. The sixteenth part of a seer. శేరులోపదహారోభాగము.

ఛట్కాయించుట v. a. perhaps from چٹکنا *Chatkana*. To whip hard. కొరడాతోబాగాకొట్టుట.

ఛట్కారీ, or ఛట్కారీవాడు n. s. A half caste or country-born person. Or చట్టకార but the origin of the name is doubtful.

ఛడాఛడి adv. چهڑا چهڑی *Chharā chhari*. Instantly, immediately, quickly. తక్షణం, శీఘ్రముగా.

ఛడి n. s. چهڑی *Chhari*. A switch, a cane, ratan. చువ్వ, బెత్తము.

ఝర్తిచిత్తా n. s. جھرتي چٹا *Jharti chittā.* Waste book. Memorandum of daily payments. ఒకత రహాలెక్కపుస్తకము.

ఝర్తిచూచుట v. a. To overhaul, review, examine. సరిచూచుట, ఉండచూచుట.

ఝర్తిజాబితా n. s. An account particular; an inventory.

చఢాయించుట v. n. To raise (the price) ఎక్కుట.

చఢావణి, or చఢావు n. s. چڑاوني *Charāoni.* An increase in price, rise: raising rent. పాడిగించడము.

జతనము n. s. for جتن *Jatan.* Care, attention. జాగ్రత.

జత్తిగె n. s. A sowing machine. A drill plough. జడ్డిగము, అనగాపిడతకుమూడుగొట్టములు అమర్చికట్టిదున్నేది.

జదీదు adj. جديد *Jadīd.* New, modern. కొత్త. జదీదుయినాం land recently bestowed.

జనలు n. s. perhaps from جلمل *Jilmil.* i. e. *Jilmil* Shutters, venetians, any window. కిటికలు.

జనహాసిలు n. s. The toll collection levied as a poll tax per head. మనిషికింతఅనితీసేపన్ను. (Guntoor.)

జనాబ్ n. s. جناب *Janāb.* Majesty, highness, excellency. మహత్వము, ఘనత. Presence, as of a ruler. సముఖము. నేనుఆయనజనాబులోహాజరుండగా while I was in his presence: waiting upon him.

జనాభా n. s. Population, people. జనులు. జనాభాలెక్క A census. కానేసుమారులెక్క. జనాభాదస్తు poll tax, taxes collected per head.

జనూలరు n. s. Servants of the Nizam. నిజాముపారిబట్లు?

జన్నలు for జనలు n. s. A window. కిటకీ.

ఛపావనీ, or ఛపావణి n. s. چھپاوني *Chhapāoni.* (Mahratta) Concealment, embezzlement. దాచడము, దివాణపుసొమ్ముతినిసేయడము.

జప్తి, for జబ్తి n. s. ضبطي *Zabti.* Sequestration, attachment, seizure of goods.

చప్పా, for చాపా n. s. چھاپا *Chhapa.* A stamp, seal or impression. ముద్ర.

చబ్బుకు, for చబుకు n. s. چابک *Chābuk.* A whip. కొరడా.

చప్పుకుచెట్టు for చౌకుచెట్టు n. s. The Cypress tree. ఒకసీమచెట్టు.

జబరు n. s. Force, violence. బలాత్కారము.

జబరుగా adv. Pompously. జంభముగా.

జబరుజంగుపిరింగి n. s. ظفرجنگ *Zafar Jang.* "The ruler of the battle"—a title bestowed on a certain cannon. Krishna Raya Vija. IV. 56. (A great gun named Zubber Jung is mentioned as being in Ghuznee.)

జబర్దస్తి n. s. زبردستي *Zabardasti.* Oppression, force, violence. బలాత్కారము.

జబాబు, for జవాబు n. s. جواب *Jawab.* An answer. ఉత్తరము.

జబితి, for జబతి n. s. See జప్తి.

చబుకు n. s. for چابک *Chābuk.* A whip. కొరడా.

జమకట్టుట v. a. To sum up, strike a total. వెరసివేసుట. ఈరసుమునుసర్కారువారుజమకట్టుకొన్నారు this fee was sequestrated by Government.

జమఖానా جمخانه *Jamkhāna.* A carpet. జమఖాళము.

జమా n. s. جمع *Jamā.* Collection, sum-total, amount. వచ్చుబడి, మొత్తము. జమచేసుట to collect. జమాఖర్చు جمع خرچ *Jamā Kharch,* the receipts and disbursements. వచ్చుబడిశలవు జమావసూలుబాకి demand or assessment, collection and balance.

జమాదారు, జమాదారుడు or జమేదారుడు n. s. جمعدار *Jamadar.* A commander of a body of troops. A sergeant, the head of peons. పావాలుదారుడికివయిదర్జాగలవాడు, బంట్రోతులపెద్దయున్న.

జమాబంది n. s. جمعبندي *Jamabandi, Jammabundi.* Settlement of the assessments. శిస్తు యేర్పరచడము.

జమాయించుట, or జమాయించివుండుట v. n. To be in pomp. జంభముగావుండుట.

జమీందారి n. s. زمينداري *Zamīndārī.* The country or Jurisdiction of a Zemindar. ఒకముతాదారుడికిందవుండేదేశము.

జమీందారు, or జమీందారుడు n. s. زميندار *Zamīndār.* A landholder or a zemindar. A petty baron. ముతాదారుడు.

జమీను n. s. زمين *Zamīn.* Land. భూమి. జమీనుదారుడు A zemindar.

జముదాళి n. s. an error for جمدهر *Jamdhar.* A dagger. కటారి. Satyabha. 3. 53.

జరతా, జరతారు, జలతారు, or జర్తారు n. s. Gold lace. బంగారుసరిగ. H. 1. 79. జరతాచుట్టంచు డాల్మించుసేల్మిన్నాసున్నపుదుప్పటంబు.

జరీ n. s. زر *Zar.* Gold or silver lace. సరిగ. జరీ ఖండువ a laced cloth. జరీబుటావలువ an embroidered cloth, tissue.

జరీబు n. s. جريب *Jarīb.* The mensuration of land, a survey-measurement. In all the northern districts this signifies garden stuff; and garden land irrigated by wells. మషాతు, అనగాకొలవడము, బాగాయతి, అనగాతోటలుదొడ్లు.

జరు n. s. زر *Zar.* Cash, gold. రూకలు, బంగారు.

చరుచు n. s. A slap, a clap. దెబ్బ.

జరుజామీన్ n. s. زرضامن *Zarzāmin.* Money security. నగదుజామీను.

చరువము n. s. A large metal pot. పెద్దతపేలా.

జరూరియాత్ n. s. ضروريات *Zarūriyāt.* Necessity. అగత్యము. జరూరియాత్ మరమ్మతు the necessary repairs.

జరూరు, or జరూరి adj. ضرور *Zarur.* Necessary. అగత్యమైన.

జర్జి n. s. (E) 'Judge.' న్యాయాధిపతి.

జర్బాబు, for జర్బాప్త్ n. s. زربفت *Zarbaft.* Gold cloth. సాదరా.

చర్హాయించుట v. a. چڑھاو *Charhāna,* To raise. చర్హావు or చఢ్వా چڑھاو *Charhāo,* aggravating, a higher bid.

చల్ బచల్ adv. چل بچل *Chal bachal.* Gradually. క్రమముగా.

జలతారు, for జరతారు n. s. زرتار *Zartār.* Gold or silver lace, or thread. జరీ.

జలమోరి n. s. Some kind of artillery. ఒకవిధమైనపిరంగి.

చలానా n. s. A printed list of letters paid or not paid. అచ్చువేసినజాబులజాబితా.

చలామణి, or చలావణి adj. چلاؤني *Chalāoni.* Current. చెల్లే. చలామణిరూపాయి a current rupee.

జలాయి, for జులాయి n. s. جلائی *Julāi.* A weaver. నేసేవాడు.

చలాయించుట v. n. To decamp, run away. ఉరుకుట, పారిపోవుట

జలారి, for జలాలి n. s. جلالي *Jalālī.* A sort of masquers at the Mohurum. మొహరంపకీరులు.

జల్తారు, for జర్తారు n. s. زرتار *Zartār.* Gold lace or thread. సరిగ.

జల్దీ, or జలిది adj. جلدي *Jaldī.* Quick. త్వరమైన. జల్దుగా Quickly. త్వరగా.

జల్దేరి, for జల్దారి n. s. A drain.

జల్ధారు, for జలదారి n. s. A drain.

ఝుల్లి, జల్లీలు n. s. A sack, a bag of grain. గోతములు.

చవత n. s. An open litter or dooly?

జవాను n. s. جوان *Jawān.* A peon, a police or revenue officer. బంట్రోతు.

జవాబు n. s. for جواب *Jawāb.* An answer. ఉత్తరము.

జవాబుదారి n. s. جوابداري *Jawābdārī.* Responsibility, liability. ఉత్తరవాదము.

జవాబునివీసు n. s. جواب نويس *Jawāb nawīs.* A scribe, clerk or secretary. రాయసగాడు.

జవాబుసవాలు n. s. جواب سوال *Jawāb sawāl.* (lit: answer and question.) Talk, discourse. సంభాషణ. అతనికిన్ని నాకున్ను నిండాజవాబుసవాలుజరిగినది I had a long talk with him.

జవాహిరు n. s. جواهر *Jawāhīr.* Precious stones, jewels. రత్నములు.

చవుకము, for చౌకము n. s. Quatre or four, at games: a cloth, towel. నాలుగు, తళువము.

జహగీరు, or జాగీరు n. s. جاگير *Jagīr.* A grant of land revenue payable to government. Land or country bestowed as a free gift. స్వల్పపన్నుమొకరరుచేసుకొని విడిచినసీమ, ఇనాముగావిడిచినభూమి.

జహజురవానా n. s. جهازروانه *Jahāz Rawānā.* Exportation by sea. సముద్రముమీదపంపించడము.

చా ఛా జా ఝా

చాందిని n. s. چاندني *Chandnī.* The awning. మేలుకట్టు.

చాందినీవెండి, or చాందీవెండి n. s from چاندي

Chāndi. Dead silver; not brightly polished. మెరుగులేనిది.

జాంపండు, or జామపండు n. s. from جام *Jām.* The guava fruit. గొయ్యాపండు.

చాకరు n. s. چاکر *Chakār.* A menial servant. పనివాడు.

చాకిరి n. s. چاکري *Chākarī.* Menial service. కొలువు. చాకిరిపనిచేశేబ్రాహ్మణుడు a bramin in his private employ, a menial. చాకిరిమాన్యము land given in fee for the performance of the meanest duties in a village, as the watchman, sweeper, washerman &c.

జాకీ n. s. "Jacques," "jacky" the knave at cards.

చాకు n. s. چاکو *Chākoo.* A penknife. పేనాకత్తి.

చాగల n. s. A village officer under a potail or culcarni?

జాగా n. s. جاگہ *Jāgah.* Place, land, home, dwelling. స్థలము.

జాగీరు n. s. جاگير *Jāgīr.* A country or land given by government as a reward for services, or as a fee; a pension (in land:) a fief. The district around Madras was granted to Col. Clive by the Nizam, and hence is often called the (Jaghire) or Estate. Mill's Brit. Ind. anno. 1767 chap. 7. He retired from the service and went (ā ses terres) to his "jageer" that is to his country seat.)

జాజికాయకొయ్య, or చెక్క n. s. Deal wood. తేలికగావుండేవొకసీమకొయ్య. జాజికాయకొయ్యపెట్టె a deal case.

చాటక n. s. (K.) Witchcraft, for the purpose of ruining a foe. శత్రువునునాశనముచేయడమునుగురించినమంత్రము.

ఝాడా అయినది from جهاڑا *Jhāra.* It is expended, done, finished, used up, consumed. అయిపోయినది.

ఝాడాగా adv. Utterly, fully, completely, finally, conclusively, in full. పొత్తిగా.

చాడీ n. s. چاڑی *Chārī.* Slander, backbiting. కొండెము.

జాడీ, or ఝాడి n. s. A large bottle or "jar."

చాడీఖోరు n. s. چاڑی خور *Chārī khōr.* A slanderer, a talebearer. కొండెగాడు. చాడీకత్తె a busy body: a girl that tells tales.

చాతాని plu. చాతానివాండ్లు as, (from Tamil சாத்தாதவன்.) A Sarternee, or more correctly çātānī. A caste of *Sudras*, who worship Vishnu exclusively: and whose profession is to sell flowers. They wear a female petticoat, without the కచ్చ tuck between the legs behind, which bramins use. They wear no thread on the shoulder, nor any జుట్టు top knot.

జాతాబాకి n. s. Balance, remainder, after deductions. నిలవబాకి.

చాతుట v. a. (from Tamil சாத்துகிறது.) To put on, dress, put vestments or garlands about an idol. సమర్పించుట. BD. 4. 37.

చాదస్తపు adj. Silly, foolish, idiotic. వెర్రి.

చాదస్తము n. s. Simplicity, foolishness. వెర్రితనము.

చాదస్తుడు n. s. A simpleton. వెర్రివాడు.

ఛామ, for చాంపు n. s. چانپ *Chāmp.* The cock of a gun. తుపాకియొక్కగుర్రము.

ఛాపా n. s. ఛాపా *Chhāpā.* A seal, print or stamp. ముద్ర, అచ్చు. ఛాపావేయుట to seal or print. ఛాపాకాకితము stamp-paper, stamps.

జాప్యము n. s. Delay, loitering. జాగు. adj. Slow, loitering. జాప్యగాడు n. s. A sloth, sluggard. జాగుచేసేవాడు.

జాఫరా n. s. for زعفران *Zāfarān.* Saffron: a light red tint. కుంకుమపువ్వు.

జాబితా n. s. ضابطہ *Zabitah,* A list, inventory, paper of names. పట్టీ.

జామారు, or సాదాజాంవారు n. s. perhaps from جامےوار *Jāmewār.* A long cloth without any coloured border. It is worn chiefly by widows, never by married women. శల్లాకోక.

జామీన్ n. s. ضامن *Zāmin.* Bail, surety, security. పూట. జామీనుదారుడు a surety, a bondsman. రొక్క జామీనుదారుడు money-security. నఫరుజామీనుదారుడు personal security.

జాయా n. s. ضايع *Zāyah.* Loss, injury, damage. నష్టము, చెరుపు. ఆచెరువుజాయాఅయిపోయినది the tank is injured. గాలిజాయాతప్పినది the wind is shifted.

జాయా adj. ضايع *Zāyah.* Dilapidated, damaged, spoilt, lost. చెడిపోయిన.

జాయాచేసుట v. a. To dilapidate, waste. పాడు చేసుట.

చారము (for چهارم *Chahārum.*) adj. Fourth (class or sort of land.) నాలుగో.

జారి adj. جارى *Jārī.* Current, proceeding, in force, continued, granted (the reverse of రద్దు *radd* annulled.) నడిచే, చెల్లే, జరిగే.

జారి n. s. جاري *Jārī.* Relieving from a state of sequestration, as land. జప్తివిడుదల. ఆభూమి నాకుజారిచేసినాడు he granted me the land. జారిచేయుట to issue, as a warrant; enact, pass a law.

చారుజామా for చార్ జామా n. s. چارجامه *Chār-jāmah.* A saddle cloth. జీనుపోసు, జీనిమీదవేసేగుడ్డ.

జాలరు n. s. جهالر *Jhālar.* Cymbals, a tambourine: fringe, net-work. వెడల్పుగాసన్నగావుండేచెయితాళము, కుచ్చెపట్టిపందిటి అంచుమొదలయినవాటికికట్టేటిది.

చాలాక్ adj. چالاک *Chālak.* Smart, dexterous, clever. చురుకైన.

చాలాన n. s. (Bengali) An invoice or chellaun. ఇన్వాయిసు.

చాలితి adj. (Mahr.) Incidental, occasional. n. s. A thing, item, article. ఆకస్మికమైన, పద్దు.

జాలు, or జేలు adv. ذيل *Zēl.* Under. ఈజేలున hereinafter. This seems to be currupted from the Persian *dar-īn-zīr.*

జాలె n. s. Darning. రప్పు. జాలెతీయుట to darn. రప్పుచేసుట.

జాస్తి n. s. and adj. Extra, additional, increase. పై, అధికమైన. జాస్తిచేసుట to increase. జాస్తిగామాట్లాడక do not talk too freely. డౌలుజాస్తి too high an estimate. శిస్తుజాస్తి.

జాహిరు adj. ظاهر *Zāhir.* Apparent, evident, known, manifest. స్పష్టమైన. జాహిరుచేయుట to explain or represent.

జాహిలీతనము n. s. from جاهل *Jāhil.* Folly, silliness. పిచ్చి.

చి చీ ఛి ఛీ
జి జీ ఝి ఝీ

జింకు A kind of inferior coin: a bad pagoda. (Bel.)

జింజీరు, for జంజీర్ زنجير *Zanjīr.* A chain. గొలుసు.

చింది plu. చిందీలు n. s. چندى *Chindī.* A shred or strip, a rag. చింపి, చింపిగుడ్డ.

జిందిగాని, or జిందిగి n. s. زندگاني *Zindagāni.* Living, bread, subsistence, property. జీవనము, సొత్తు.

చిందీలు n. s. plu. The bends of a ship: fragments. వాడకూర్పుకువేసేవంకరదూలాలు, చింపులు.

చిందువ n. s. Logwood imported from Pegu, used in dying.

చిందేలుపాము n. s. A sort of eel.

జింమా n. s. ذمه *Zimmā.* Possession, charge. వశము, స్వాధీనము.

జింసి for جنس *Jins.* See the next word జింసు.

జింసు, for జిన్స్ n. s. جنس *Jins.* Article, thing, lot, property: drug, ingredients. వస్తువు, సరుకు.

జింసువారిలెక్క n. s. A catalogue, descriptive list. తపసీలువారిలెక్క.

చికినీపోకలు, for సిగినపుపోకలు n. s. plu. The name of the best sort of areca.

చికిలి adj. perhaps meant for صيقل *Sīqal,* Keen, sharpened, bright. పదునుపెట్టబడ్డ, మెరుగుపెట్టబడ్డ.

చికిలి n. s. perhaps meant for صيقل *Sīqal.* Furbishing, polishing. మెరుగుపెట్టడము.

చిక్కట్టు adj. Difficult, muddy. ఇక్కట్టయిన.

జిగిని n. s. جگني *Jigni.* A broach, worn by women at their throats. కంఠాభరణవిశేషము.

జిగిని, or జిగినిపీనుగ n. s. A stingy fellow. లోభి.

చిగురు and బోముచిగురు n. s. A small pulley. చిన్నకప్పి?

చిటాకు for చటాకు n. s. چھٹاک *Chhatāk.* A liquid measure $\frac{1}{16}$ of a seer. శేరులోపదహారో పాలు.

చిట్టా n. s. چٹا *Chittā.* A rough day book; or an account taken on slips of paper before written fair. దినవహి.

చిత్తమాసము n. s. The "season" of importation by sea into the N. E. ports: it extends from August to September. ఆషాఢము, అనగా ఆడిమాసము.

చిత్తు n. s. A rough copy.

జిద్దాజిద్ది n. s. A great dispute. మహత్తైనజగడము, హటాహటము.

చిద్దీలు for సిడీలు n. s. plu. from سڑھی *Sirhi.* Steps, stairs. మెట్లు.

జిద్దు n. s. ضد *Zid.* Enmity, contrariety. ద్వేషము, పగ.

చిప్పే adj. Of the tailor caste. చిప్పేవాడు a tailor. కుట్రపుపువాడు, గోనెసంచులుమొదలయినవికుట్టేవాడు.

జిమ్మా n. s. ذمہ *Zimmā.* Charge, trust, possession, commission. వశము, స్వాధీనము.

జియాఫత్తు n. s. ضیافت *Ziyāfat.* A gift to a superior in money; hospitality: invitation. నజరు, సన్మానము.

జియ్యరు n. s. A Vaishnava Sanyasee or sage. వైష్ణవసన్యాసి.

చిరా n. s. A dagger. కటారి. Nagnij. 2. 209. చిగురాకుజిరాదార.

చిరాకు n. s. چراغ *Charāgh.* A lamp: anger, sudden passion. దీపము, కోపము.

జిరాతు, or జిరాయతి n. s. زراعت *Zirāat.* (written *zeroyet* and *jerrait*, and *zerahet*) Cultivation. సాగుబడి.

చిరికిచుక్కాని n. s. The steering wheel of a rudder.

చిరునామా, చిర్నామా for సిర్నామా n. s. The direction or superscription of a letter. పైవిలాసము.

చిరునామాదారుడు n. s. The person to whom a letter is addressed. పైవిలాసపువాడు, అనగా యెవనిపేరిట పైవిలాసము వేయబడియున్నదో ఆమనిషి.

చిలుకు, or శిలుకు n. s. వసూలుఅయినదాంట్లోయి రసాలు అయినదిపోగా మిగతరూకలు.

చిలువానము n. s. (Tamil శివివానమి) Odd: or more than a round number specified, indefinitely exceeding it; but it commonly means money saved by a kinsman entrusted with the household affairs. S. 3. 317. చిల్లర, యింటిఖర్చుకనియిచ్చినదాంట్లోకూడ బెట్టినది.

జిలేబీలు n. s. from جلیبی *Jilēbī.* A kind of sweetmeat. ఒకతరహామిఠాయి.

జిల్దు n. s. جلد *Jild.* A volume. ఒకపుస్తకము. జిల్దుకట్టుట to bind a book.

చిల్లర adj. چلرا *Chilrā.* Sundry, various, miscellaneous. చిల్లరవాండ్లు by-standers, indifferent persons, low folk, people of no weight.

చిల్లర n. s. چلرا *Chilrā.* Odd. చుంగుడి. నాలుగురూపాయాలుచిల్లర four rupees and odd.

జిల్లా n. s. ضلع *Zilā.* A province, district or country. A musulman author describing England says "London is in the zillah of Middlesex."

జిల్లేదారు, or జిల్లేదారుడు n. s. ضلعدار *Zilādār.* A subordinate revenue officer. తరుపుదారుడు.

జిల్లేబు for జిలేబి n. s. جلیبی *Jilēbī.* A sweetmeat like barley sugar. ఒకతరహామిఠాయి.

చివుక n. s. A coin of the value of a quarter of a rupee. పావులా. D.

చివుకు n. s. The rod of a ship's pump; a piston.

జీ جی *jee*, or వాలా والا *Wala.* Affixes like *man*, *bearer*, *fellow*, in the words boat-*man*, standard-*bearer*, school-*fellow*. Thus from Sett, a merchant, Set-jee, "Mr. Trader," or Sir-merchant. *Nao-wala* or *nao-jee*, a boatman, the captain of a vessel. *Garee-wala*, a carriage-man, i. e. a coachman: or, one who owns a carriage. Ghorawala, one who *has* a horse, a horseman. *Bucha-wala* one who has a child: or an animal with a young one. *Hukka-jee*, a pipe-bearer. *Sherbet-wala* or sherbet-jee, a seller of sugar-water. *Manzil*, a stage or post: *manzil-jee* the post-master.

Paisa, money : *paisa-wala* a monied man. In the feminine, wālī ; thus, *paisawalī*, a woman who is rich, &c.

చీజుబస్తు n. s. چيز بست *Chīz bast.* Furniture and baggage. మూటముల్లెలు, సామాను.

చీటి n. s. for چٹھی *Chiṭṭhi.* A letter or note. A bill. ఇంటిచీటి a bill of sale. లాటరిచీటి a lottery ticket. చీటివేయుట to buy a ticket.

చీడి for సిడి n. s. سڑھی *Sirhi.* Steps. మెట్లు.

జీనిగరివాడు n. s. from زين گر *Zīngar.* An artizan ; a worker in leather ; an upholsterer : they are makers of playing cards and palankeens. బచ్చినబొమ్మలుమొదలైనవాటిని చేసేవాడు.

జీను for జీని for زين *Zīn.* A saddle. జల్లము. H. 1. 79.

చీప్పు n. s. (Tamil சீப்பு) A bunch of plantains. గొలలోపొకభాగము.

జీబి, జీబు n. s. جيبھی *Jībhi.* The area between the outer and inner walls, or gates. కోటయొక్కయాగోడకు ఆగోడకులేకగవినిముందరిగడపకువెనకగడపకునడిమిప్రదేశము.

జీరంగిరెక్కలు n. s. from زرنگی *Zirangi.* Beetle-wings of a bright emerald hue : used in ornamenting dresses, as spangles. తళతళమనే పురుగురెక్కలు.

జీరగుండు n. s. A globe of glass filled with quicksilver in order to decorate a pandal. పందిటికి కట్టెరసగుండని ప్రకరణవశమువల్లతోచినది? G. 2. 5. నెలిముత్తియంబులతోరణంబులునుకలవడంబులునునేలుకట్లునుజీరగుండ్లును.

జీరా n. s. زيرہ *Zīrā.* A flaw in a gem or coin. Armour, mail. రత్నాదులయందలిచిరిక, కవచము.

జీలాపెట్టె n. s. A leather bucket for baling a boat. పడవనీళ్లనుముంచిపోసేతోలుపెట్టె.

చీళితబెట్టుట v. a. To get rid of. పోగొట్టుట. T. 2. 128. జీర్ణదళసంఘముచీళితబెట్టి.

జీలు for జైల్ n. s. for ذيل *Zail.* A supplement. ఉత్తరభాగము. ఈజీలునవ్రాయబడ్డ hereinafter written.

చు ఛు జు ఝు
చూ ఛూ
జూ ఝూ

చుకాయించుట v. a. from چکنا *Chukana.* To complete, settle, adjust, fix the price of: తీర్చుట.

చుక్కాని, or సుక్కాని n. s. for سکان *Sukkan.* A rudder.

చుక్కి n. s. A telescope, spying glass. ఓకు,దుర్బీను.

జుజివి adj. جزوی *Juzwi.* Trivial, common, petty. అల్పమైన.

చునాయించుట v. a. from چننا *Chunna.* To plait or fold any part of a dress. పింజపట్టుట.

జుబ్బాలు n. s. from جبھ *Jhubba.* A kind of long vest resembling a shirt. ఒకతరహాచొక్కాయి.

జుమలా, జుములా or జుమ్లు n. s. جملہ *Jumlā.* Total. మొత్తము.

జుమాలుపేరు n. s. A kind of necklace. ఒకవిధమైనకంఠభూషణము.

జుమికి n s. for جھمکہ *Jhumki.* A sort of pendant earring. జుమికిపుచ్చ A passion flower, perhaps called Jhumka.

జుముజుములు n. s. زمہ زمہ *Zimma zimma.* A cant expression for fondness, kindness. విశ్వాసము.

జుర్మాన, or జుల్మాన n. s. جرمانہ *Jurmānā.* A fine, a penalty levied. అపరాధము.

జులాయించుట v. n. جھلانا To reel about, swing about, stagger. మయికముచేతమసులుట.

జులుము n. s. for ظلم *Zulm.* Force, violence, tyranny, oppression. బలాత్కారము, దౌర్జన్యము.

జుల్ఫాలు, or జుల్ఫా n. s. for زلف *Zulf.* Locks of hair left at the time of tonsure, just above and before the ear. కాకపక్షము.

జుల్మానా n. s. for جرمانہ *Jurmānā.* A fine. అపరాధము.

చుల్లా n. s. چلہ *Chullā.* A fire place. పొయ్యి. చుల్లావరి a hearth tax : a tax levied on forges and furnaces.

ఝూటా n. s. جھوٹا *Jhūṭā.* False. అబద్ధము.

జూటు, or ఝూటు n. s. جھوٹھ *Jhuṭh.* False: falsehood. అబద్ధము.

చూతాట్టి n. s. (Tamil சூத்தாட்டி) A shambler, one who waddles along. బహుమనిచేసేవానివలె తిరిగేవ్యర్థుడు.

చూరకత్తి, or చూరి n. s. A knife. చాకు.

జూలు, or ఝూలు n. s. جھول A painted or variegated cloth or blanket serving as an elephant's howsings. కుథము, ఏనుగమీదిబట్ట.

చ చ ఛ ఛ
జ జ ఝ ఝ

చెంగలికోష్టము for చెంగల్వకోష్టము n. s. A certain drug. Costus Arabicus. Ainslie. 2. 165.

చెంగోలు n. s. (Tamil செங்கோல்) Shengol. "A royal staff: a sceptre: just government. Rottler p. 356. vol. 1. part 2. చెంగోలము.

జెండ, or జెండా n. s. جھنڈا *Jhandā.* A flag, standard, banner, colours. ధ్వజపటము.

చెందూలుపిట్ట for చరందూలు n. s. چرندل *Charandul.* The crested lark: a sort of sparrow with crimson beak and red feathers at the vent. Jerdon's Catal. No. 186.

చెకడా, or చెకడాబండి n. s. for چھکڑا *Chhakrā* A cart. శకటము.

చెకముకరాయి for చెకిముకిరాయి n. s. from چقماق *Chaqmāq.* A flint.

చెకర, or చకర n. s. چکرا *Chakrā.* A small gold coin used South of Madras. చక్రరూక.

చెకలాతి, శకలాతి for శకలాతు n. s. A kind of woollen stuff. 'Chekelaton' (Chaucer in Bailey) Brocade.

చెకుత for చకోతరా n. s. چکوترا *Chakōtarā.* A shaddock. పంపరమానుపండు.

చెకునామ for చెక్‌నామా n. s. چکنامہ *Chaknama.* A map; boundary lines in a plan, a rent roll, and descriptive list of lands: a ground plot. నేలమొదలయినవాటిపటము.

చెకుముకిరాయి n. s. from چقماق *Chaqmaq.* A flint.

చెక్కు n. s. (From the English word check) Surplus; that results from comparing different measurements of grain (Ganjam.)

చెక్కు n. s. (E) Chastisement. A draft for money on a banker. చీవాట్లు, హుండి.

చెటాయించుట v. a. To reject, refuse, disapprove. తిరస్కరించుట. వాండ్లమీదపొకఅర్జీ చెటాయించినాడు he gave a petition against them.

చెట్టాంపిళ్ల n. s. (Tamil சட்டாம்பிள்ளை) A monitor in a school. బడిపెద్ద.

చెట్వాడి for చట్వారి n. s. An "Indo Briton," vide orders of Government dated 1828.

చెడావు n. s. چڑاؤ *Charāo.* Augmentation, raising the rent. పొడిగించడము.

చెణుకు, or చెళుకు n. s. An abridgement, an abstract. టూకి.

చెమ్మయికిస్తి n. s. The dues or instalment (Kisti) levied every (chhē mahi) six months.

జెరీబు, or జరీబు n. s. A measuring, a survey measurement, the mensuration of land. నేలకొలవడము.

చెలామణి adj. for چلاؤني *Chalāoni.* Current (as applied to coin.) చెల్లే.

చెలామణి n. s. for چلاؤني *Chalāonī.* Currency. చెల్లడము.

జెల్ది adv. جلدی *Jaldī.* Quickly, soon త్వరగా.

చెవి n. s. A key: (from the Portugueze *chave*: Haughton's Beng. Dict. page 1075.)

చేంది n s. Toddy. కల్లు.

చేకు, or చాకు, or చ్యాకు n. s. for چاکو *Chākū.* A penknife. పేనాకత్తి.

చేడ n. s. (for Tamil சேடை) The wet land cultivation. మాగాణి. చేడచేయుట to make the wet land cultivation.

చేబదులు n. s. A simple loan; debt without bond or account. చేతి అప్పు.

జేబు n. s. جیب *Jeb.* A pocket. చొక్కాసంచి.

చేరా n. s. for چہرہ *Chehrā.* Features, the written description of a thief's features. పోలిక.

చేరు n. s. Spawn or roe in fishes. చేపగుడ్లు.

జేరుగండి n. s. An embrasure to shoot from. తుపాకిపెట్టికాల్పడమునకైకోటగోడనవుండేతూటు.

జేరుతలాపు n. s. for زیرتالاب *Zēri tālāb.* Land lying "under a tank." చెరువుకిందిభూమి.

జేరుదస్తు adj. زیردست *Zerdast*. Weak, powerless, abject. దుర్బలమైన.

జేరుబందు n. s. زیربند *Zerband*. A martingal, a saddle girth, a whip. సవారిగుర్రముముఖపట్టకున్ను టంగువారుకున్ను కట్టేవారు, టంగువారు, ఝాటి.

చేర్లాబడ్డ adj. Leaning, sloping. గోడచేర్లాబడ్డది the wall has sunk.

జేలి for ذیل *Zel*. A supplement (See జీలు) ఈజేలిన hereinafter, as follows. ఈజేలినవివరించినప్రకారము as follows.

చైవ్రాలు for చేవ్రాలు n. s. Signature.

చొక్కబాన n. s. The bonfire. కార్తికనాడుకాల్చేగుడిశ.

చోంగ n. s. from چنگانی *Chungānī*. A tobacco pipe.

జోక్యము n. s. جوکھم *Jokham*. Loss, risk, danger, hazard: goods, merchandise. నష్టము, అపాయము, సరుకు. వాడజోక్యము peril of the sea: risk of shipwreck.

జోడి n. s. A favourable quit rent. సుళువుగా యేర్పరచబడ్డపన్ను.

జోడు n. s. for جوڑی *Jōrī*. or جوڑا *Jōrā*. A pair or couple: shoes. జత, పాపాసు.

జోనంగి, or జోనంగివాడు n. s. One of the lowest tribe among the Mahometans. A sort of Musulman merchant on the Malayalam coast, who are also called Cholias or Lubbees. A corruption of the Tamil சோனகர் *Shonahar*. లబ్బెవాడు.

చోపుదారు, or చోపుదారుడు n. s. چوبدار *Chōbdār*. A macebearer. వెండిబెత్తపువాడు.

జోరావరి n. s. زورآوری *Zōrāwarī*. Violence, outrage. బలోద్బంది.

చోరీ n. s. چوری *Chorī*. Theft, robbery, stealth, smuggling. దొంగరికము. A revoke at cards. చోరీపట్టీ a list of stolen goods.

జోరు n. s. زور *Zōr*. Force, violence. బలాత్కారము.

చోళా for చోలా n. s. چولا *Chōlā*. The upper part of a man's jacket (the body of a gown or ungaraka.) చొక్కాయిపయిభాగము.

చోలీ n. s. چولی *Chōlī*. A woman's jacket or bodice. రవిక.

జోళ్లు n. s. (plural of జోడు a pair) Shoes. చేతిజోళ్లు gloves.

చౌక్ n. s. چوک *Chouk*. Bazar. అంగడివీధి, గుజిరి.

చౌక n. s. A square, court, or area. A quarter of a rupee. పహరా, పారావుండేజనము, చోటున్ను.

చౌకండి for చౌఖండీ n. s. A closet built alone, like a sentry box. వేరేగాకట్టినచిన్నగది.

చౌకట్టు n. s. چوکھٹ *Choukhat*. A window frame: any square frame. చట్టము.

చౌకి n. s. چوکھی *Choukhi*. A watch or guard. A party of persons &c. stationed. The station or post. See Balarama IV. 257.

చౌఖండి adj. Square, quadrangular. చౌకమైన, నల్చదరమైన.

చౌథాయి n. s. چوتھائی *Chouthāī*. A quarter, one-fourth. పాతిక, పాతికపాలు.

జౌదరి, చౌదలి, or చౌదరి n. s. چودری *Choudri*. The head man of a trade, the head merchant who manages a town market. అంగళ్లకంతాపెద్దగావుండేవాడు.

చౌని n. s. چھاؤنی *Chhāonī*. A cantonment or lodging for troops. దండువుండేచోటు.

జ్ఞప్తి n. s. (a vulgar word) *jnapti*. Remembrance. జ్ఞాపకము.

జ్మ n. s. (contracted for జమ) The receipts.

ట ఠ డ ఢ

డ|| A contraction for a Dubboo. Twenty cash.

ఢంకా n. s. ڈنکا *Danka*. A pair of kettle drums carried on a horse. గుర్రముమీదవేసికొట్టేచర్మవాద్యము. వాడుఢంకాకొట్టినాడు he died.

టంగుమైదాను for తంగుమైదాను n. s. تنگ میدان *Tang miedān*. A narrow or small plain, a valley. ఇరుకుగావుండేతావు.

టంగువారు n. s. from تنگ *Tang*. A horse's girth. పల్లమునుబిగించేపట్ట.

